www.arogyajyothi.com

Telugu Daily

# ఆరోగ్యజ్యోతి

వైద్య ఆరోగ్య సమాచార దినపత్రిక

ఎడిటర్ కే. నరేష్ కుమార్

పేజీలు : 4
Pages : 4

వెల : 5
Price: 5

సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 182 | Published from: ADILABAD, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad | గురువారం 11 సెప్టెంబర్ 2025

రిమ్స్ లో ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు?... 04





## ఎంజీఎం, అదిలాబాద్ రిమ్స్ లో ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ

**ప్రభుత్వ ఆసుపత్రులలో అవయవ మార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు సర్కారు కృషి**

**కార్పొరేట్ ఆసుపత్రులపై నిరంతరం నిఘ**

**అధికారులకు ఆదేశించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**తెలంగాణ,(ఆరోగ్యజ్యోతి):** తెలంగాణలో వైద్యం దూసుకుపోతుంది. నిన్న క్యాన్సర్ సర్వీస్ ఆసుపత్రులకు ప్రారంభోత్సవాలు చేయగా ఈరోజు కొత్తగా ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ ల కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఎంజీఎం లో చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆసుపత్రిలో అవయవ మార్పిడి చికిత్సలు ప్రోత్సహించేందుకు సర్కారు చర్యలు తీసుకుంటుందని తెలంగాణ వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జీవన్ దాన్ పనితీరు ప్రభుత్వ దవఖానాల్లో అవయవ మార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయం లో అధికారులతో మంత్రి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ నిమ్స్ గాంధీ ఉస్మానియాలతో పాటు రాజీవ్ గాంధీ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు వరంగల్ ఎంజీఎంలలో అవయవ మార్పిడి సర్జరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవర్ సెంటర్లు ఏర్పాటుకు ప్రతిపాదన రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు సీనియర్ డాక్టర్లతో డెడికేటెడ్ టీమ్స్ ఏర్పాటు చేయాలని ఒక్క ఆర్గాన్కు ఒక్క టీం ఉండాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు కి మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవయవ మార్పిడి సర్జరీలకు ప్రోత్సహించే విధంగా ఈ బృందాలు పనిచేయాలని తెలిపారు. బృందాలు సక్రమంగా పనిచేసినట్లయితే

మిగతా 2 లో

# మానసిక ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ అవసరం

**ప్రపంచవ్యాప్తంగా మానసిక రూపుమాతలతో 100 కోట్ల మంది**
**767 జిల్లాల్లో మానసిక ఆరోగ్య కార్యక్రమం**
**సైకాలజిస్టుల సంఖ్య మరింత పెంచాలి**
**ఆరోగ్య సిబ్బంది ని పెంచితేనే సంపూర్ణ ఆరోగ్యం**



ప్రపంచవ్యాప్తంగా చాలామంది మానసిక రుగ్మతలతో సతమతమవుతున్నారు. మానసిక రుగ్మత అనేది ప్రస్తుత సమాజంలోమారినట్టు తెలుస్తుంది. మానసికంగా ఎంతో కృంగిపోతున్న వారు దేశవ్యాప్తంగా ఎందరో ఉన్నారు. మానసిక వ్యాధి అనేది ఎలాగైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి. గురుకుల పరుగుల జీవితంలో మానసిక వ్యాధి అనేది మామూలే కానీ ఆ మానసిక వ్యాధికి మన చేతుల్లోనే ఔషధం ఉన్నప్పటికీ దాన్ని వినియోగించడంలో ప్రజలు విఫలమవుతున్నారు. ఎంత మానసిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సమయానికి తినడం నిద్ర సరిగా ఉండటం వల్ల చాలావరకు మానసిక వ్యాధులనుంచి ఉపశమనం పొందే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో పని భారం ఎక్కువ మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా యువత రకరకాల చెడు అలవాట్ల బారిన పడి మానసిక గా కృంగిపోతు ఆత్మహత్యల వైపు మొగ్గుచూపుతున్నారు.ప్రపంచవ్యాప్తంగా చనిపోతున్న ప్రతి వంద మందిలో ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ 'వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే-మెంటల్ హెల్త్ అట్లాస్ 2024' నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మంది వివిధ మానసిక ఆరోగ్య రుగ్మతలతో జీవిస్తున్నారని తెలిపింది. ఆందోళన, ఒత్తిడి వంటివి ప్రజలను వెంటాడుతున్న మానసిక రుగ్మతలలో ప్రధానమైనవని కూడా గుర్తించింది. 2011-2021 మధ్య కాలంలో మానసిక రోగుల

మిగతా 2 లో

# నవజాత శిశు మరణాలపై వివరాలు సేకరించండి

- నవజాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్, (ఆరోగ్యజ్యోతి):** జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం రోజు క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఇన్చార్జ్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్, ప్రోగ్రాం అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల నమోదైన నవజాత శిశు మరణాలపై వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గర్భిణీ అని తెలిసిన వెంటనే ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్త లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో పేరు నమోదు చేసుకొని ప్రతినెల గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించే చికిత్సలు అందించాలని కలెక్టర్ సూచించారు. రక్తహీనత ఇతర ఏదైనా వ్యాధులు ఉంటే వెంటనే ఆసుపత్రిలో చికిత్సలు అందించాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గర్భిణీ మహిళలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పౌష్టికాహార లోపం ఉన్నచోట ముందుగా గుర్తించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు తప్పనిసరిగా గర్భిణీలకు ప్రత్యేక వైద్య శిబిరాలు

మిగతా 2 లో



## నర్సింగ్ పవిత్రమైన వృత్తి

**నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషలో నేర్పించేందుకు ఒప్పందం**

**నర్సింగ్ గుత్తి ప్రాణాలు కాపాడే పవిత్రమైన వృత్తి**

**నర్సింగ్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన మంత్రి**

సంగారెడ్డి బ్యూరో, (ఆరోగ్యజ్యోతి): నర్సింగ్ వృతి అనేది ఎంతో పవిత్రమైందని దాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎందుకుగాను విద్యార్థులకు జర్మన్ జపానీస్ భాషలు నేర్పించేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలంగాణ వైద్య మరియు

మిగతా 2 లో

# ఖాళీ ప్లేట్లతో కలెక్టరేట్ ఎదుట 104 ఉద్యోగుల నిరసన

- పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలు చెల్లించాలి




**అదిలాబాద్,(ఆరోగ్యజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 17 సంవత్సరాల నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో 104 సిబ్బంది ముందు ఉందని అలాంటి సిబ్బందికి ప్రభుత్వం ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడంతో పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఖాళీ ప్లేట్లతో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఒక వందనాలు ఉద్యోగులను ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రికి టిబి ఆఫీసు టీ హబ్ వంటి విభాగాల్లో అక్కడక్కడ అడ్జస్ట్మెంట్ చేశారని తెలిపారు 2025 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అంటే ఐదు నెలలకు సంబంధించిన వేతనం రాకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయడానికి ఉద్యోగులు అందం రెడీ ఉన్నప్పటికీ ఐదు నెలల వేతనాలు రాకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు ఇంటి అద్య స్కూల్ ఫీజులు నిత్యవసర వస్తువులు

మిగతా 2 లో


## కోట్లు వసూలు చేసిన డాక్టర్ నమ్రత బ్యాచ్?

**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** సృష్టి ఫెర్టిలిటీ కేసులో సెంట్రల్ క్రిమినల్ సర్వీస్ (సిసిఎస్) పోలీసులు కొనసాగిస్తున్న విచారణలో కీలకమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో నమ్రతను ఒకరోజు కస్టడీకి తీసుకొని విచారించినట్లు అధికారులు తెలిపారు. ఏజెంట్ల నియామకం, శిశువుల కొనుగోలు, ఈ కార్యకలాపాలకు సహకరించిన అనేక డాక్టర్ల వివరాలను సేకరిస్తున్నారు.

పదేళ్ల పాటు సరోగసి ముసుగులో డాక్టర్ నమ్రత బ్యాచ్ కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాలకు సరోగసి కోసం వచ్చే దంపతుల వివరాలను వేరువేరు రికార్డులుగా నమ్రత మెయింటైన్ చేసినట్లు దర్యాప్తు బృందం తెలిపింది. అంతేకాకుండా, నగదు లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నమ్రత తనకు పనిచేసే సిబ్బంది పేరుతో ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అంచనా వేస్తున్నారు. ఈ వివరాల నేపథ్యంలో, నమ్రతను మరొకసారి కస్టడీకి తీసుకుని విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు సిసిఎస్ అధికారులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ కేసు సంచలనంగా మారడంతో ప్రభుత్వం, పోలీసులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు.

## ఐసిఎంఆర్ మలేరియా టీకా రెడీ

### ఆ ఐదు కంపెనీలకు లైసెన్స్ జారి




వెబ్స్క్: మలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు భారత వైద్య పరిశోధన మండలి స్వదేశీ టీకా 'అడ్వాల్సివాక్స్' ను అభివృద్ధి చేసింది. భువనేశ్వర్లోని రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ , బయోటెక్నాలజీ విభాగంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ సంయుక్తంగా ఈ రీకాంబినెంట్ టీకాను రూపొందించాయి. ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే ప్రాణాంతక పరాన్నజీవి వల్ల వచ్చే మలేరియాను నివారించడంలో అడ్వాల్సివాక్స్ టీకా కీలక పాత్ర పోషిస్తుంది. మలేరియా సోకిన వ్యక్తుల్లో ఇన్ఫెక్షన్ను అడ్డుకోవడమే కాకుండా, దోమల ద్వారా వ్యాధి వ్యాప్తిని ఈ టీకా నిరోధిస్తుంది.అదేవిధంగా ప్రీ-క్లినికల్ పరీక్షల్లో అడ్వాల్సివాక్స్ టీకా మంచి ఫలితాలను చూపింది. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, సాంప్రదాయ టీకాల కంటే విస్తృత రక్షణను కల్పిస్తుందని తేలింది. అడ్వాల్సివాక్స్ టీకా గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలల పాటు స్థిరంగా నిల్వ ఉంటుందని, ఇది మారుమూల ప్రాంతాలకు రవాణా, స్టోర్ చేసేందుకు సులభమని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. అయితే, లాక్టోకాకస్ లాక్టిస్ అనే సురక్షిత బ్యాక్టీరియాను ఉపయోగించి అడ్వాల్సివాక్స్ టీకాను తయారు చేశారు. దేశ వ్యాప్తంగా ఈ టీకా ఉత్పత్తి కోసం ఐదు కంపెనీలకు లైసెన్సులు అందాయి. వాటిలో ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్, టెక్ఇన్వెన్షన్ లైఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, పానేషియా బయోటెక్ లిమిటెడ్, బయోలాజికల్ ఈ లిమిటెడ్, జైడస్ లైఫ్సైన్సెస్ సంస్థలు ఉన్నాయి. ఈ ఏడాది చివరి నాటికి టీకా మొదటి బ్యాచ్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

## ఖాళీ ప్లేట్లతో కలెక్టరేట్ ఎదుట 104 ఉద్యోగుల నిరసన



**మొదట పేజీ తరువాయి** కొనుగోలు అనారోగ్య సమస్యలు తదితర వాటికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు గత 9 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ అధికారుల స్పందన అంతంత మాత్రమే ఉందని తెలిపారు. ధర్నా చేయడం వల్ల మాకు లాభం చేకూర్తుందో లేదో తెలియదు కానీ ప్రజలకు మాత్రం ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు ప్రభుత్వం వెంటనే ఆలోచించి ఐదు నెలలకు సంబంధించిన వేతనాలు వేయడంతో పాటు ప్రతినెల వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రశాంత్, నాగనాథ్, శ్రీకాంత్, సుభాష్, సురేందర్, రియాజ్, ప్రేమ్, సుజాత, ఇబ్రహీం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్లో దారుణం

### భార్య మృతదేహాన్ని బైక్ పై తీసుకెళ్తూ...



ఉత్తరప్రదేశ్లోని కౌసంబి జిల్లాలో దిగ్భ్రాంతికరమైన ఘటన చోటుచేసుకుంది. శవ వాహనం లేకపోవడంతో ఒక మహిళ మృతదేహాన్ని బైకుపై శ్మశానవాటికకు తీసుకెళుతుండడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ మృతదేహాన్ని బైక్ పై శ్మశానవాటికకు తీసుకెళ్తుండగా ఒక వ్యక్తి ఇదంతా రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయింది.సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఈ వీడియోను షేర్ చేస్తూ, దీనికంటే సిగ్గుచేటు ఏముంటుంది. ముఖ్యమంత్రికి లేదా ఆరోగ్య మంత్రికి చెప్పడానికి ఇంకేమీ లేదు అంటూ అధికార భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించారు.సమాచారం ప్రకారం మృతురాలిని బుద్దరాణిగా గుర్తించగా, ఆమె కౌసంబి జిల్లాలోని మొహబ్బత్పూర్ గ్రామానికి చెందినది. ఆమె భర్త. కొడుకు ఉత్తరప్రదేశ్లోని ఘజియాబాద్లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. అయితే బుద్ధరాణి అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించినట్లు ఆమె బంధువులు చెబుతుండగా, పోస్టుమార్టం తర్వాత శవ వాహనం లేకపోవడంతో బుద్ధరాణి మృతదేహాన్ని బైక్పై తరలిస్తున్నారని ఆమె కుటుంబం ఆరోపించింది. ఈ వీడియో వైరల్ అయిన తర్వాత జిల్లా మేజిస్ట్రేట్ మధుసూదన్ హుల్గి ఈ విషయంపై దర్యాప్తుకి ఆదేశించారు.భార్య మృతదేహాన్ని బైక్ పై మోసుకెళ్తూ: నాగ్పూర్లో కూడా గతంలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న ఓ ట్రక్కు ఒక వ్యక్తి భార్యని ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మరణించగా, దారిన వెళ్ళే వారి సహాయం లేకపోవడంతో మృతదేహాన్ని బైకుపై వెనక కట్టి తీసుకెళ్లాడు. వెనకాల కారులో వెళ్తున్న కొందరు దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.

# మానసిక ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ అవసరం

**మొదట పేజీ తరువాయి** సంఖ్య ప్రపంచ జనాభా పెరుగుదల కంటే వేగంగా పెరిగింది.మన దేశంలో మానసిక అనారోగ్యం కలిగిన ప్రతి లక్ష మందికి 13 మంది మాత్రమే ఆరోగ్య సిబ్బంది ఉన్నారు. 2024-25 ఆర్థిక సర్వే సైతం మానసిక ఆరోగ్య సంరక్షణపై ఆందోళన వ్యక్తం చేసింది. యువత మానసిక శ్రేయస్సు దేశ ఆర్థిక అభివృద్ధికి కీలకమైన అంశమని ఆర్థిక సర్వే పేర్కొంది. పని ప్రదేశంలో ఒత్తిడి, సోషల్ మీడియా వినియోగం పెరగడం, పెరుగుతున్న సామాజిక, ఆర్థిక ఒత్తిళ్ల వలన యువత మానసిక ఆరోగ్యంపై తగినంత శ్రద్ధ పెట్టడం లేదు.మానసిక ఆరోగ్య సేవలపై కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నది. 2024-25 బడ్జెట్లో రూ.90,659 కోట్లు కేటాయిస్తే, 2025-26 బడ్జెట్లో రూ.99,859 కోట్లు కేటాయించింది. పైగా గత ఐదు సంవత్సరాలుగా మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం కేటాయిస్తున్న నిధులలో ఎక్కువ భాగం ఖర్చు కావడం లేదనే ఆరోపణలు వున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేటాయింపులు చేయకుండా మానసిక ఆరోగ్య సంరక్షణ ఎలా సాధ్యం? మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం పనిచేస్తున్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ వంటి సంస్థలకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది. మరోవైపు కేటాయించిన నిధులను విడుదల చేయడం లేదు. దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యంపై టెలి కౌన్సిలింగ్ అందించడానికి 2022లో టెలి మానస్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2025 ఫిబ్రవరి నాటికి 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 53 సెంటర్ల



ద్వారా టెలి కౌన్సిలింగ్ అందించారని అంచనా. వాస్తవానికి మానసిక అనారోగ్యం కలిగిన వారందరికీ టెలి మెడిసిన్ సేవలు చేరడంలో నిర్లక్ష్యం ఉంది. నిధుల కొరత వలన అనేక రాష్ట్రాల్లో టెలి కౌన్సిలింగ్ కార్యక్రమం ముందుకు సాగడం లేదు. 1982 నుండి జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం అమలవుతున్నది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 767 జిల్లాల్లో అమలవుతున్నది. దీనిని సమర్ధవంతంగా నిర్వహించడానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ప్రధాన ఆటంకంగా ఉంది. భారతదేశంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మానసిక ఆరోగ్య సంరక్షణ కీలకమైంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీన్ దయాళ్ వికలాంగుల పునరావాస పథకం, వికలాంగుల హక్కుల అమలు పథకాలకు 2025-26 బడ్జెట్లో రూ.280 కోట్లు మాత్రమే కేటాయించారు. గత ఆరు సంవత్సరాల నుండి నిధుల కేటాయింపులు క్రమంగా తగ్గుతున్నాయి. దేశంలో యువత మానసిక ఆరోగ్యం, జీవనశైలి, సోషల్ మీడియా వినియోగం, మానసిక ఆరోగ్య సంరక్షణపై బహిరంగ కార్యక్రమాలను నిర్వహించడం యువతలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కీలకమైన అంశమని ఆర్థిక సర్వే పేర్కొంది. కానీ కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాల అమలుకు ఆటంకం ఏర్పడుతున్నది. టెలిమానస్ కార్యక్రమం ద్వారానే మానసిక ఆరోగ్య సంరక్షణ సాధించడం ఆచరణలో సాధ్యం కాదు. 2017 మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టంలో పేర్కొన్న విధంగా అట్టడుగు ప్రజలకు వైద్య సేవలు అందించడం కీలకం. పని ప్రదేశాల్లో సౌకర్యాలు మెరుగు పరచకుండా, ఉద్యోగ భద్రత, వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలను పరిష్కారం చేయకుండా మానసిక ఆరోగ్య సంరక్షణ గురించి ఎంత మాట్లాడినా ఉపయోగం ఉండదని పాలకులు గుర్తించాలి. టెలి మానస్, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం అమలుపై దృష్టి పెట్టడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. మానసిక అనారోగ్యాన్ని అధిగమించేందుకు ప్రజల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. తగినన్ని మానసిక చికిత్స ఆసుపత్రులు ఏర్పాటు చేయడం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాటిలో సౌకర్యాలు మెరుగు పరచడం, శిక్షణ పొందిన నర్సులు, సోషల్ వర్కర్లు, సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులు, కౌన్సిలర్లు, ఇతర ఆరోగ్య కార్యకర్తలను నియమించడానికి ప్రభుత్వం కృషి చేయాలి. మానసిక ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ బాధ్యత.

# ఎంజీఎం, అదిలాబాద్ రిమ్స్ లో ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ

**మొదట పేజీ తరువాయి** పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మన వైద్య సేవలు అందించిన వారమవుతామని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వెళ్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కేంద్ర చట్టాన్ని అడాప్ట్ చేయించుకున్న అందుకున్న ఇందుకు అనుకూలంగా కొత్త నిబంధనలు రూపకల్పనపై సమావేశంలో చర్చించారు. ఈ చట్టం ప్రకారం సొంత కుటుంబ సభ్యులతో పాటు గ్రాండ్ పేరెంట్స్ కూడా అవయవాలు డొనేట్ చేసేందుకు స్వీకరించేందుకు అర్హులు లేనని ఈ నిబంధనలను అమలు చేస్తున్నామని అధికారులకు మంత్రి తెలిపారు. అవయవ మార్పిడి పై ఎంత ప్రజలకు అవగాహన కల్పించినట్లయితే అవగాహన వల్ల అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వస్తారని మంత్రి తెలిపారు. తోట యాక్ట్ ప్రకారం ఆర్గాన్ స్వాపింగ్ కు కూడా అవకాశం ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు. స్వాపింగ్ విషయంలో ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న నిబంధనను



పరిశీలించి బాధితులను ఆదుకునే విధంగా రూల్స్ ఫ్రేమ్స్ చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. అవయవ దానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జీవన్దాన్ కోడిని డాక్టర్ భూషణ్ రాజుకు మంత్రి తెలిపారు. దీనికోసం ప్రజాప్రతినిధులు ప్రముఖులు సహాయ సహకారం తీసుకోవాలని తెలిపారు ఆర్గాన్ డోనర్ల కుటుంబ సభ్యులు అండగా నిలవాల్సిన అవసరం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి అవయవాలను ఇతరుల డొనేట్ చేసి ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రోజురోజుకు అవయవ దానం పై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఆర్గాన్ డోనర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు అవసరమైన ప్రతిపాదన రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో జరుగుతున్న అవయవ మార్పిడి సర్జరీలపై నిరంతరం నిఘా పెట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశించారు. నిబంధనలు ఉల్లంగించే హాస్పిటల్ విషయాల్లో కఠిన చర్యలు తప్పవాన్ని మంత్రి సూచించారు.

# నవజాత శిశు మరణాలపై వివరాలు సేకరించండి

**మొదట పేజీ తరువాయి** నిర్వహించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలని తెలిపారు. ఐ సి ఎం ఆర్ టీం ఐ సి ఎం ఆర్ సంకల్ పవర్ పాయింట్ పొజిషన్ ద్వారా శిశు మరణాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. తగిన సమయానికి వైద్య సేవలు అందించడం సక్రమమైన గర్భస్థ శిశు పర్యవేక్షణ ప్రసూతి సేవలో నాణ్యత మెరుగుపరచడం ద్వారా తగ్గించవచ్చు అని కలెక్టర్ పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఒక అంకెల శిశు మరణాలను సాధించేందుకు కార్యక్రమం అమలు పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. 15 నుంచి 10 కన్నా తక్కువగా సిసి మరణాలు తగ్గించేందుకు ప్రతి



ఒక్కరి సహాయ సహకారాలు తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీలకు మంచి వైద్య సేవలు అందించడం నెలనెలా వైద్య పరీక్షలు నిర్వహించటం వారికి ఉన్న లోపాన్ని గుర్తించడం లాంటివి చేయడం వల్ల శిశు మరణాలు తగ్గి అవకాశాలు ఉన్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో పాటు ప్రోగ్రాం అధికారులు కృషి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో పిఎం జన్మన్ మొబైల్ యూనిట్లు జనని వెయిటింగ్ రూమ్లో నర్సులు మిడివైఫర్లకి ప్రత్యేక శిక్షణ నిలోఫర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మానటరింగ్ ప్రోగ్రామ్ అంటే చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ ట్రైబల్ డాక్టర్ మనోహర్, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సాధన, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వైసీ శ్రీనివాస్ తో పాటు తదితరులు ఉన్నారు.

# నర్సింగ్ పవిత్రమైన వృత్తి

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**మొదట పేజీ తరువాయి** ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు జర్మన్ జపానీస్ భాషలు నేర్పించేందుకు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని మంత్రి వివరించారు కోవిడ్ ఉపకార పరిస్థితుల్లో కుటుంబంలో సభ్యులే పేషెంట్లకు దూరంగా ఉన్నారని కోవిడ్ రోగులకు నరసయ్య వారి కుటుంబ సభ్యుల సేవలందించి ప్రాణాలు ప్రాణంగా పెట్టి చికిత్సలు అందించిన ఘనత నర్సులకే దక్కుతుందని వివరించారు అలాంటి పవిత్ర వృత్తిలోకి వెళ్తున్న నర్సింగ్ స్టూడెంట్ అందరికీ అభినందనలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నర్సులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో ప్రభుత్వం ఎంతో ముందుకు వెళుందని తెలిపారు. ఉదాహరణగా తీసుకున్నట్లయితే తాను తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సంతకం నర్సింగ్ ఉద్యోగాల భర్తీపై చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా వైద్యాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు ఇప్పటికే గతంతో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణలో వైద్యం అభివృద్ధి చెందిందని తెలిపారు. గత ంలో 7000 నర్సింగ్ పోస్టులు భర్తీ చేశామని ఈ ఏడాదిలో 2322 పోస్టులు భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. విదేశాల్లోకి వెళ్లి నరసింహారెడ్డి పట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ



సహకారాలు అందిస్తున్న అని తెలిపారు జర్మన్ జపాన్ దేశాల్లో నర్సులకు చాలా డిమాండ్ ఉందని మంత్రి వివరించారు తెలంగాణలో నర్సింగ్ మృతి చేపట్టి విద్యను అభ్యసించిన వారికి ఎక్కడలేని విధంగా స్కిల్స్ టాలెంట్ ఉందని తెలిపారు జర్మన్ జపాన్ లాంగ్వేజెస్ రాకపోవడం వల్ల ఆయా దేశాల్లో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని జర్మన్ జపాన్ లాంగ్వేజ్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్ కోర్సు పై విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తి రోజురోజుకు పెరుగుతుందని ఆస్పత్రుల్లో హోమ్ కేర్ నర్సులకు పెరిగిన డిమాండ్ చాలా ఉందనే తెలిపారు అంతేకాకుండా కొత్తగా పదహారు ప్రభుతో నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశామని మరో రెండు కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ రిజిస్టర్ హరిప్రసాద్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ డిపార్ట్మెంట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ విమల తామస్ తదితరులు ఉన్నారు.

# ఎడ్ల బండి పై మందులు వైద్య సిబ్బంది





- బురదలో నడుచుకుంటూ వెళ్తూ
- ప్రవహిస్తున్న వాగులో దాటుతూ వైద్య సేవలు

**ఆదిలాబాద్, (ఆరోగ్యజ్యోతి):** వాగు దాటి వైద్యం అందించిన... వైద్యుడు... వైద్య సిబ్బంది... ఆదిలాబాద్ జిల్లా అంటే అడవుల జిల్లా... అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న జిల్లా కానీ వర్షాకాలం రావడంతో ఆయా గ్రామాల్లోకి వెళ్లి వైద్య సేవలు అందించాలంటే ఎంతో కష్టం గా ఉంది.. వైద్య సిబ్బంది ముందు జాగ్రత్తలు భాగంగా వర్షాకాలం ప్రారంభంలోనే అన్ని గ్రామాలకు మందులు సరఫరా చేసినప్పటికీ రోజువారి కార్యక్రమాలు సీజన్ వ్యాధులు ప్రవర్తనడం వల్ల సిబ్బంది ఆయా గ్రామాల్లోకి వెళ్లి శిబిరాలను నిర్వహించాలి.. అలా వెళ్లాలంటే రోడ్లు వెళ్లే మార్గాలు బాగుండాలి.. కానీ అలా లేకపోవడంతో.. ఎడ్లబండి మరియు బురదలో కాలినడక ట్రాక్టర్ సహాయంతో వైద్య ఆరోగ్య సిబ్బంది వెళ్లడంతో పాటు మధ్యలో ఉన్న వాగులకు వంతెన లేకపోవడంతో పారుతున్న వాగులో నడిచి వెళ్లి వైద్య సేవలు అందించారు. ఇలాంటి వైద్య సేవలు అందించిన సిబ్బందికి మనందరం ఎంతో కృతజ్ఞతలు చెప్పాలి. కాలినడకన ఎడ్ల బండి మరియు ట్రాక్టర్ మీద వెళ్లి మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన వైద్య సిబ్బందికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే. అదిలాబాద్ జిల్లా బజరత్నూర్ మండలం లోని కొత్తపల్లి గ్రామం... ఈ గ్రామం మండల కేంద్రానికి... కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న... వర్షం వస్తే... వాగు పొంగి ప్రవహిస్తుంది... ఎవరి నిర్లక్ష్యమో కానీ... 60 సంవత్సరాల గ్రామానికి... ఇప్పటివరకు సరైన రోడ్డు మార్గం వాగుపై వంతెన లేకపోవడం బాధాకరం... ఈరోజు బజారత్నూర్ మండల వైద్యాధికారి... భీమ్ రావు... తమ సిబ్బందితో నడుచుకుంటూ వాగు దాటి... ట్రాక్టర్లో గ్రామానికి చేరి... వైద్య శిబిరం చేపట్టారు... ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్.హెచ్.పి. కళ్యాణి, ఏ.యన్.యం. అనిత, హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఆశాలు దురపత, శకుంతల, సవిత, దుర్గ,.. అంగన్వాడి టీచర్ సంగీత.. తది తరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి మార్గాలు ఎన్నో

- మనిషికి ఆత్మహత్యల ఆలోచన రావద్దు
- రిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత

**అదిలాబాద్ రిమ్స్, (ఆరోగ్య జ్యోతి):** భగవంతుడు మనిషికి జన్మనిస్తారు ఆ జన్మను ఎన్ని కష్టాలు నష్టాలు లాభాలు వచ్చిన మన జీవితం మనమే కాపాడుకోవాలి కానీ ఆత్మ అత్యల వైపు మొగ్గు చూపవద్దని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ సందర్భంగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని మానసిక విభాగం వార్డులో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే ఆత్మహత్యలలో ఎక్కువగా యువతి యువకులే ఉన్నారని తెలిపారు. సమస్య అనేది రకరకాలుగా రావడం మానసికంగా ఇబ్బంది పొందడం తద్వారా ఆత్మహత్యలు చేసుకోవాలని ఆలోచనలు వచ్చి ఆత్మహత్యల వైపు మొగ్గు చూపుతున్నారని ఆమె తెలిపారు. ఆత్మహత్యలు చేసుకోవలసిన అవసరం ఏముంది ఆలోచనలు వచ్చిన వెంటనే కుటుంబ సభ్యులకు కానీ స్నేహితులకు కానీ కష్టాలు నష్టాల గురించి చెబితే వారు ఏ విధంగానైనా సహాయం అందిస్తారని వారు అందించే సహాయం వల్ల మానసిక ఇబ్బందులు తగ్గుతాయని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సమస్యలు ఉన్నాయని ఆత్మహత్య చేసుకుంటే ప్రపంచంలో ఇంట జనాభా ఉండదని ప్రతి ఒక్కరు ఆత్మహత్యలు చేసుకుంటారని తెలిపారు ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు ఎన్ని ఉన్నప్పటికీ మనం మానసికంగా కృంగిపోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు తద్వారా ఆత్మహత్యల వైపు మొగ్గు చూడవద్దని తెలిపారు. మానసిక సమస్యలను పక్కన తోలు ఎందుకు రకరకాల పద్ధతులు మాకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆలోచన విధానాల్లో మార్పు వచ్చినప్పుడే మనం దృఢంగా ఉండగలమని తెలిపారు. మానసిక ఆలోచనలు పెరిగినప్పుడు వైద్యుని సంప్రదించవచ్చు లేదంటే యోగ మెడిటేషన్ వాకింగ్ ఆహారంలో మార్పులు ఇలాంటి పాటిస్తే మానసికంగా మనం దృఢంగా ఉండే అవకాశాలు ఉంటాయని తెలిపారు. యువత ఎక్కువగా మత్తుపదార్థాలకు బానిసై కోపం చికాకు ఆర్థిక సమస్యలు మానసిక సమస్యలు తగ్గాలంటే మానసిక వైద్యుని సంప్రదించాలని తెలిపారు లేని పక్షంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన 14415 టేలిమానస్ కు కాల్ చేసి సమస్యను పరిష్కరించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మెర్సి ,అన్నపూర్ణ , నలిని, పరిన్ , షారోన్, దీక్ష, సన, స్వర్ణ, మానస నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.




# మనిషికి ఆహారమే ముఖ్యం

## రిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత



- తీసుకునే ఆహారంలో మనిషికి అవసరమైన విటమిన్స్ మినరల్స్ అవసరం
- ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**అదిలాబాద్, (ఆరోగ్యజ్యోతి) :** ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మనిషికి సమతులమైన ఆహారం తీసుకోవలసిన అవసరం ఉందని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు.. న్యూట్రిషన్ వారోత్సవాల సందర్భంగా నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న నర్సింగ్ పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనజ, రూప, ప్రీతి తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ న్యూట్రిషన్ అనేది శరీరాన్ని లోని అన్ని భాగాలను కాపాడుతుంది అని తెలిపారు. కొన్ని రకాల రోగాలను బట్టి ఆహారం ఇవ్వవలసి వస్తుందని మనిషి ఎత్తు బరువును బట్టి ఆహారం తీసుకోవాల్సి వస్తుందని మామూలు మనిషి కూడా కొన్ని సందర్భాల్లో ఆహారం మార్పులు చేస్తూ తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. చిన్నపిల్లలకు ఎత్తు బరువు పెరగడం కోసం కొన్ని రకాల ఆహారాలు ఇవ్వాల్సి వస్తుందని తెలిపారు. రోగి రోగాన్నిబట్టి ఏ అవయవానికి ఏ రోగం వచ్చింది దాన్ని పట్టి ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అంతేకాకుండా మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారంలో విటమిన్లు, మినరల్స్, బి12, క్యాల్షియం, ఐరన్, పొటాషియం తోపాటు అన్ని రకాల విటమిన్స్ మినరల్స్ ఉండే విధంగా ఆహారం తీసుకోవాలని తెలిపారు. మనిషి తీసుకునే ఆహారం పైనే ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. రోగాలో బారిన పడిన వారికి కూడా రోగాన్ని బట్టి ఆహారం ఏమవుతాదుల ఇవ్వాలి ఏ మనిషికి ఎన్ని క్యాలరీల శక్తినిచ్చే ఆహారం ఇవ్వాలి తదితర విషయాలను ఇంటిని బిఎస్సి నర్సింగ్ విద్యార్థులకు మొదటి సంవత్సరంలో తెలపడం జరుగుతుందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. విద్యార్థులకు వారం రోజులపాటు నిర్వహించిన న్యూట్రిషన్ వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రాక్టికల్ గా కూడా వివరించడం జరిగిందని తెలిపారు. నర్సింగ్ కళాశాల పిల్లలకు మనం చెప్పిన పాఠాలే వారి జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా న్యూట్రిషన్ విషయంలో వారికి అన్ని రకాల అవగాహన ఉన్నప్పుడే రోగులకు వివరిస్తారని తెలిపారు.

# వనపర్తిలో డెంగ్యూతో ఎనిమిదేళ్ల బాలిక మృతి




**లింగాల గణపురం,(ఆరోగ్యజ్యోతి) :** జనగామ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. డెంగ్యూతోఎనిమిదేళ్ల బాలిక మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన లింగాల గణపురం మండలం వనపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..కౌడి ఉపేందర్-అనిత దంపతుల కూతురు సంహితకు జ్వరం రాగా చికిత్స నిమిత్తం జనగామకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షలు చేసి టైఫాయిడ్ జ్వరమని నిర్ధారించి మందులు రాసి ఇంటికి పంపించారు.అయితే గత మూడు రోజుల క్రితం జ్వరం తీవ్రం అవడంతో బాలికను తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు డెంగ్యూగా నిర్ధారించి మూడు రోజులుగా చికిత్సలు చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. బాలిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# జ్వరంతో మహిళ మృతి

## మన్యంలో మొదటి మరణం



**రాజవొమ్మంగి (ఏఎస్ఆర్ జిల్లా) ,(ఆరోగ్యజ్యోతి):** అల్లూరి సీతారామరాజు జిల్లా లోని మన్యంలో జ్వరాలతో ప్రజలు వణికిపోతున్నారు. రంపచోడవరం నియోజకవర్గ పరిధి రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో జగ జనని (29) అనే మహిళ మృతి చెందింది. మన్యం లో జర్వాలతో మొదటి మరణం నమోదు కావడంతో మన్యం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని లాగరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల గ్రామ పంచాయతీలైన కింద్ర, లబ్బర్తి, లాగరాయి మూడు గ్రామాల్లో గత మూడు నెలలుగా విష జ్వరాలు విజృంభించాయి.జ్వరాలతో పాటు ఆదివాసీలకు అంతుచిక్కని వ్యాధితో అవస్థలు పడుతున్నారు. ఈ వ్యాధితో కాళ్ళు, కీళ్లు నొప్పులతో పాటు, ఒళ్లు నొప్పులు రావడం తమ పని తాము కూడా చేసుకోలేని దుస్థితిలో గిరిజనులు ఉన్నారు. కూర్చుంటే నిలబడ లేక.. నిలబడితే కూర్చోలేక కష్టాలు పడుతున్నారు. లాగరాయి గ్రామానికి చెందిన మహిళ జ్వరంతో బాధపడుతూ ఈ రోజు కాకినాడ జిల్లా జీజీహెచ్‌లో మృతి చెందింది.లాగరాయి గ్రామానికి చెందిన కొంతం జగ జనని (29) అనే మహిళకు రెండు నెలల క్రితం జ్వరం వచ్చి ఆసుపత్రిలో చూపించుకోవడంతో తగ్గింది. మళ్లీ జ్వరం రావడంతో ఆగస్టు 30వ తేదీన జ్వరంతో బాధపడుతూ లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అయి నాలుగు రోజులు వైద్యం పొందగా, ఫలితం లేకపోవడంతో ఏలేశ్వరంలోని ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుండి కాకినాడ జీజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# ప్రబలుతున్న విషజ్వరాలు

## ఆందోళన రేకెత్తిస్తున్న గున్యా

## కిటకిటలాడుతున్న ఆస్పత్రులు

**దర్శి, ,(ఆరోగ్యజ్యోతి):** దర్శి ప్రాంతంలో విష జ్వరాలు ఉధృతంగా ప్రబలుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటటాడుతున్నాయి. దర్శి ఏరియా ఆసుపత్రికి రోజుకు 200 మందికి పైగా ఓపీలు వస్తున్నాయి. కొంతమంది వైద్యం చేయించుకొని వెళ్తుండగా, జ్వరం తీవ్రంగా ఉన్న వారు అక్కడే చికిత్స పొందుతున్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు, కలుషిత నీరు తాగటం వల్ల విషజ్వరాలు, టైఫాయిడ్ సోకుతున్నాయి. దోమల కారణంగా గున్యా, మలేరియా తదితర వ్యాధులు ప్రబలుతున్నాయి. పదేళ్ల క్రితం దర్శి ప్రాంతంలో గున్యా, మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు ఉధృతంగా సోకాయి. గ్రామాలకు గ్రామాలే మంచంపట్టాయి. ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంటున్నదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముండ్లమూరు మండలంలోని పూరిమిట్ల, పసుపుగల్లు గ్రామాల్లో అనేకమంది గున్యా, విష జ్వరాలతో మంచం పట్టిన విషయం విదితమే. దర్శి పట్టణంతోపాటు అనేక గ్రామాల్లో జ్వరాలు తీవ్రంగా ఉన్నాయి. ప్రధానంగా కలుషితనీరు తాగటం, మురుగునీరు నిల్వతో దోమలు కుట్టడంతో ఈ వ్యాధులు సోకుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. దర్శి ఎన్ఎపీ రక్షిత పథకం ద్వారా గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతుంది. ఫిల్టర్‌బెడ్లు కొన్ని ఏళ్లుగా పనిచేయకపోవడంతో అనేక గ్రామాలకు నీటిని అలాగే విడుదల చేస్తున్నారు. ఫిల్టర్ చేయని కలుషిత నీరు తాగటంతో ఈ వ్యాధులు సోకుతున్నాయనే అనుమానాలు కల్గుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రక్షిత మంచినీటి పథకం గురించి పట్టించుకోకపోవటంతో అధ్వానంగా మారింది. ఏడు ఫిల్టర్‌బెడ్లు ఉండగా అందులో ఐదు పనిచేయటం లేదు. సుమారు 140 గ్రామాలకు నీరు అందించే ఈ పథకం అధ్వానంగా మారింది. ఆ పథకం ద్వారా సరఫరా అవుతున్న శుద్ధిచేయని నీరు తాగటం వల్ల రోగాల బారిన పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఎయిమ్స్ బీబీనగర్ కొత్త డైరెక్టర్‌గా ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్



**హైదరాబాద్ బ్యూరో, ( ఆరోగ్య జ్యోతి) :** ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బిబినగర్ కొత్త డైరెక్టర్గా ప్రొఫెసర్ అమిత అగర్వాల్ ను ప్రభుత్వం నియమించింది. కష్టపడే తత్వం పేదలకు వైద్య సేవ అందించాలని సంకల్పంతో ఉన్న ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ ఎయిమ్స్ బీబీనగర్ కొత్త డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అయితే ఆమె క్లినికల్ ఇమ్యునాలజీ–రుమటాలజీ విభాగంలో అగ్రశ్రేణి పరిశోధకురాలిగా, అనేక తరాల వైద్యులకు విద్యను అభ్యసించరూ. ఆమె, జువెనైల్ ఆర్థరైటిస్ మరియు లూపస్ వంటి వ్యాధులపై విశేష పరిశోధనలు చేశారు. అంతర్జాతీయ శిక్షణతో పాటు భారతదేశంలో లూపస్ నెట్‌వర్క్‌ను స్థాపించి సమాజానికి మేలుచేసారు. జాతీయ–అంతర్జాతీయ అకాడెమీల నుంచి ఫెలోషిప్‌లు పొందిన ఆమె, నిజాయితీ మరియు పారదర్శకతతో పనిచేసే వైద్యశాస్త్రవేత్తగా పేరుపొందారు. "ప్రతిభ, నీతి, సేవాస్ఫూర్తి కలిసినప్పుడు మాత్రమే సమాజానికి వెలుగు ం ప్రొ. అమితా అగర్వాల్ అందుకు ప్రతిరూపం" అని వైద్య వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

## ఊరు రా వైద్య శిబిరాలు



**భీంపూర్, (ఆరోగ్య జ్యోతి):** బీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ రాజ్ మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్లు తెలిపారు. వర్షాకాలం కావడం వల్ల వ్యాధులు ప్రబోల్లే అవకాశాలు ఉన్నందున పరిశుభ్రతతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయా భీంపూర్, గిర్గాం, ధనోర, అర్లి, (గర్భిణీ స్త్రీలకు పరీక్షలు) అంతర్బండ్, కరంజి, వడూర్ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోపర్యవేక్షకులు రూహిదాస్, మేఘ, హెల్త్ వెల్నెస్ సెంటర్ల సిబ్బంది సరస్వతి, లచ్చుబాయ్,జానాబాయ్, విజయలక్ష్మి, సుజాత, భాగ్యవతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీ హబ్ లో పనిచేయని కెమిస్ట్రీ ఎనలైజర్

**ఖమ్మం,(ఆరోగ్యజ్యోతి):** ఖమ్మం తెలంగాణ డయాగ్నోస్టిక్స్ (టీ హబ్)లో వివిధ పరీక్షలకు అంతరాయాలు కలుగుతున్నాయి. టీహబ్లో నెలలో రెండు సార్లు మిషన్లు మొరాయించటంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇదే టీ హబ్లో కొన్ని పరీక్షలు నిలిపివేయడంతో చాలా మంది రోగులు బయట ప్రైవేటు ల్యాబ్లలో పరీక్షలు చేయించుకున్నారు. జిల్లాలో నుంచి వివిధ ప్రైమరీ హెల్త్ సెంటర్లో సేకరించిన రక్త నమూనాలను ఖమ్మంలో ఉన్న టీ హక్కు పంపిస్తుంటారు. ఇక్కడ పరీక్షలు చేసి రిపోర్టులను ఆన్లైన్ ద్వారా వివిధ హెల్త్ సెంటర్లకు పంపిస్తారు. గతంలో టీ హబ్లో 57 రకాల రక్త, మూత్ర పరీక్షలు చేసేవారు. ప్రస్తుతం ఇందులో కొన్ని పరీక్షలను తొలగించారు. ఇక దీనికి కారణం టీ హబ్కు వివిధ కంపెనీలు కెమికల్, పరికరాలు సప్లై చేశారు. అయితే ఆ కంపెనీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఆ కంపెనీలు చేతులెత్తేశాయి. దీంతో కొన్ని పరీక్షలు నిలిపివేయడం జరిగిందని అధికారులు చెబుతున్నారు.

**పనిచేయని కెమిస్ట్రీ ఎనలైజర్ :** టీ హబ్లో కెమిస్ట్రీ ఎనలైజర్ మిషన్ పనిచేయకపోవడంతో మిషన్ ద్వారా నిర్వహించే వివిధ పరీక్షలు నిలిచిపోయాయి. కిడ్నీ ఫంక్షన్ పరీక్షలు, లివర్ ఫంక్షన్ పరీక్షలు, లిపిడ్ ప్యానెల్, థైరాయిడ్ ఫంక్షన్, ఎలక్ట్రోలైట్లు, ప్రోటీన్లు వంటి వాటిని విశ్లేషించడానికి ఈ మిషన్ పనిచేస్తుంది. ఈ మిషన్ రెండు రోజులుగా పనిచేయకపోవడంతో చాలా ఖర్చుతో కూడిన పరీక్షలు నిలిచిపోయాయి. ఈ మిషన్ యొక్క పరికరం లేకపోవడంతో మిషన్ ఆగినట్టు తెలుస్తోంది. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ జరిగే అంతరాయాల పై అధికారులు దృష్టి సారించి అని పరీక్షలు అందుబాటులో ఉంచాలని కోరారు.

## 15 రోజుల బిడ్డను ఫ్రీజర్‌లో పెట్టి మర్చిపోయిన తల్లి

### చలికి గుక్కపట్టి ఏడవడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.

**మొరాదాబాద్,(ఆరోగ్యజ్యోతి):** తన 15 రోజుల బిడ్డను ఓ తల్లి ఫ్రీజర్‌లో పెట్టి మర్చిపోయింది. ఆ శిశువు చలికి గుక్కపట్టి ఏడవడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం రాత్రి బిడ్డను నిద్రపుచ్చిన తల్లి.. అలాగే ఆ శిశువును ఫ్రీజర్‌లో పెట్టి నిద్రపోయింది. అయితే కొద్ది నిమిషాలకే ఆ బిడ్డ చలికి తట్టుకోలేక బిగ్గరగా ఏడవడం ప్రారంభించాడు. దీంతో బిడ్డ కోసం ఇల్లంతా వెతికిన కుటుంబ సభ్యులు ఫ్రీజర్‌లో ఉన్నట్లు గుర్తించి బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. ఆ శిశువుకు చికిత్స అందించిన వైద్యులు.. ప్రాణాలకు ఏ ప్రమాదం లేదని తెలిపారు. అయితే సదరు మహిళ ప్రసవానంతర మానసిక సమస్యల (పోస్ట్‌పార్టమ్ సైకోసిస)తో బాధపడుతున్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది. దీంతో చికిత్స నిమిత్తం ఆమెను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. కాగా, ప్రసవానంతరం హార్మోన్లలో మార్పులు, మానసిక ఒత్తిడి కారణంగా కొందరు మహిళలకు పోస్ట్‌పార్టమ్ సైకోసిస్ రావచ్చని.. దీంతో వారు తీసుకునే అసంబద్ధ నిర్ణయాలు బిడ్డకు హానీ చేయొచ్చని వైద్యులు చెబుతున్నారు. ముందే గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయొచ్చంటున్నారు.

# రిమ్స్ లో ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు?...






- అవయవ మార్పిడి చికిత్స సర్కారు కృషి
- ఆదిలాబాద్ రిమ్స్ పై ఆరోగ్యశాఖ మంత్రి దృష్టి
- ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు అయితే మేలు

**ఆదిలాబాద్,(ఆరోగ్యజ్యోతి):** రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పై తెలంగాణ వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టి సాధించారు. గిరిజన మారుమూల వెనుకబడిన జిల్లాలో రిమ్స్ వైద్య కళాశాల ఉండడంతో దీని అభివృద్ధి చేయాలనే ఆలోచనలో మంత్రిగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇందుకుగాను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల అనుబంధ ఆసుపత్రిలో ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. బుధవారం రోజు జూబ్లీహిల్స్ లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో అధికారులతో మంత్రి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వరంగల్ లోని ఎంజీఎం ఆదిలాబాద్ లోని రిమ్స్ లో ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ లో అయ్యేవిధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. అన్ని రంగాల్లో వెనుకబడిన అదిలాబాద్ జిల్లాలో నిన్న అంటే మంగళవారం రోజు క్యాన్సర్ కిమోతెరపి సెంటర్ ప్రారంభించడం మళ్ళీ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ లు చేయాలని మంత్రి చెప్పడం అంటే ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ముందుకు వెళుతుందని తెలుస్తుంది. గతంతో పోల్చుకుంటే రిమ్స్ ఆస్పత్రి లో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి కానీ వడ్డించేవాడు ఉన్నప్పటికీ తినే వారు లేదన్న సామెతగా అన్ని ఉన్నా వైద్యుల సక్రమంగా విధులు నిర్వహించకపోవడం ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు శాపంగా మారింది రిమ్స్. కొంతమంది వైద్యులు వైద్య సేవలు అందించేందుకు ముందు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు లోపం సరైన పరికరాలు కెమికల్స్ మందులు అందుబాటులో లేకపోవడం లాంటి సమస్యలు ఉన్నాం వల్ల వెనుక అడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది?... ఉన్నత స్థాయి అధికారులు సక్రమంగా విధులు నిర్వహించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటే డ్రీమ్స్ ఎంతో ముందుకు వెళ్ళేది అధికారుల నిర్లక్ష్యంతో మరింత వెనక్కి వెళ్తుంది?... ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టినప్పటికీ పనిచేసే వారు లేకపోతే పథకాలు మూలన పడ్డట్టే కదా?..

# తెలంగాణలో రికార్డు-తగ్గిన శిశు మరణాల రేటు

- కేసీఆర్ మార్క్ పాలనతోనే అన్న హరీష్ రావు
- జాతీయ సగటు 25 కాగా, తెలంగాణాలో 18గా నమోదు.
- ఇది మ్యాజిక్ కాదన్న హరీశ్ రావు
- కేసీఆర్ విజన్ వల్లే ఇది సాధ్యమయిందని వ్యాఖ్య




**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** ఆరోగ్యరంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక మైలురాయిని అధిగమించింది. రాష్ట్రంలో శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గి, జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. ఇటీవల విడుదలైన శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) నివేదిక 2023 ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం, జాతీయ స్థాయిలో శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి .. జననాలకు 25గా ఉండగా, తెలంగాణలో అది కేవలం 18గా నమోదైంది. తాజా నివేదిక ప్రకారం, 2013లో దేశవ్యాప్తంగా 40గా ఉన్న శిశు మరణాల రేటు, 201 నాటికి 25కు తగ్గింది. ఇదే సమయంలో తెలంగాణలో సాధించిన ప్రగతి జాతీయ సగటును మించి ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 44 నుంచి 28 తగ్గితే, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18 పడిపోయింది. రాష్ట్ర సాదించిన ఈ అద్భుత ప్రగతిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు..ఈ విజయంపై X' (ట్విట్టర్) నేడికగా స్పందించిన హరీశ్ రావు, ఇది కేసీఆర్ దార్శనిక పాలనకు నిదర్శనమని కొనియాడారు. 201113లో తెలంగాణలో మరణాల రేటు 11, 2012 నాటికి అన్ 18కి తగింది ఉంటే వా త్యకమైన 12 శాతం తగ్గుదల ఉంది ఇది మాయాజాలం కారు కేవలం కేసీఆర్ దూరదృష్టి మాత్రమే." అని ఆయన పేర్కొన్నారు. గత సీజన్ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన కిట్టు, న్యూట్రిషన్ కిటు అమ్మఒడి వాహనాల్ పథకాల వల్లే వేలాదిమంది తల్లీబిడం ప్రాణాలు నిలిచాయ హరీశ్ రావు గుర్తుచేశారు. 'కాల సభభుత్వం ప్రజలను హామీలతో మోసం చేస్తుంటేసీఆర్ మాత్రం దేశం గల్పించేలా పలితాలు సాధించి చూపించారు. అసలైన తెలంగాణ మోడల్. అని ఆయన తన ట్వీట్లో వ్యాఖ్యానించారు.

## కోటి ఈఎన్టి ఆస్పత్రికి 50 లక్షల పరికరాలను విరాళంగా అందజేసిన

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

- మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు తమ వంతు కృషి




**హైదరాబాద్ బ్యూరో,(ఆరోగ్యజ్యోతి):** ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలంగాణ, ఏపీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్ అన్నారు. ఈ మేరకు బుధవారం హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో కోఠి ఈఎన్టీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వ ఈఎన్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కు రూ.50 లక్షల విలువైన ఆధునిక వైద్య పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పరికరాలతో చిన్నారుల కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు అవసరమైన చికిత్సలను మెరుగుపరచడంతో పాటు లారింజియల్ (గొంతు) క్యాన్సర్తో బాధపడుతున్న రోగులకు కూడా ప్రయోజనం కలగనుందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ రంగ సంస్థల మధ్య ఉన్న భాగస్వామ్యం ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈఎన్టీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో పుట్టుకతో వినికిడి లోపం ఉన్న శిశువుల కేసులు పెరుగుతున్నాయన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి లభించిన ఈ ఆధునిక పరికరాలు పేద రోగులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉన్నత స్థాయి కోక్లియర్ చికిత్సలను అందించగలమన్నారు. హాస్పిటల్లో వారానికి 4 నుంచి 5, నెలకు 20 నుంచి 25 కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని, కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు ప్రైవేట్ హాస్పిటల్లో రూ.15 నుంచి 20 లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చి పరికరాలు అందించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed. Published and Owned by KADAM NARESH, Printed at Krishna sai printers Adilabad (TS) place of Publicationadilabad cell no9848025451
Editor K.Naresh H No4-104 Dasnapur Ramnagar Quarters Adilabad-504001 TS RNI No TELTEL/2014/58191